శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## శుద్ధిజలాలను అందించడమే విపిఆర్ ఫౌండేషన్ లక్ష్యం



**వింజమూరు, జనవరి12,ప్రభాతవార్త :** ఫ్లోరైడ్ ప్రాంతాల్లో ని ప్రజలకు శుద్ధిజలాలను అందించడమే విపిఆర్ ఫౌండేషన్ విపిఆర్ అమృతధార లక్ష్యమని రాజ్యసభ సభ్యులు , నెల్లూరు వైకాపా జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని నేరేడుపల్లిలో ఏర్పాటు చేసిన విపిఆర్ అమృతధార ప్లాంట్ ప్రారంభోత్సవానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైకాపా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. స్థానిక వైసిపి నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి నేతలకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని వాటర్‌ప్లాంట్‌ను నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 125 అమృతధార ప్లాంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి చోట ప్లాంట్‌ల నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో మొదటగా ఈ ప్లాంట్‌లను ఉదయగిరి ప్రాంతంలోనే ప్రారంభించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్లోరిన్ బారిన పడి ఎంతో మంది కిడ్నీ, కీళ్ళవాపు వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి వారందరి కొరకు శుద్ధి జలాల సరఫరా చేస్తే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని భావించి ఈ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఎంతో మంచి వారని కొనియాడారు. ప్లాంట్ ఏర్పాటే కాకుండా ఎలాంటి మరమ్మత్తులకు గురైనా వెంటనే తమ ఫౌండేషన్ ద్వారా వెంటనే పరిష్కరించి నిర్వహణకు ఎలాంటి ఆటంకం రాకుండా చూస్తామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సంక్షేమ సారధి జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డిని, పార్లమెంట్ సభ్యులుగా తనను ప్రజలందరూ ఆశీర్వదించి అఖండమెజార్టీతో తమకు ఘన విజయం చేకూరేలా చూడాలన్నారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంపై వేమిరెడ్డి కి ఉన్న అభిమానంతో విరివిగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఈప్లాంట్‌లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈప్రాంత ప్రజలు ఎంతో రుణపడి ఉంటారన్నారు. తాను ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఫ్లోరిన్ నీటి వలన ఎంతోమంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతుండడం తాను ప్రత్యక్షంగా చూశానన్నారు. ఇలాంటి వారి ఆరోగ్యం కొరకు శుద్ధి జలాల ప్లాంట్‌లు ఎంతో ఉపయోగకరమన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, ఎంపిగా ప్రభాకర్‌రెడ్డి పోటీలో ఉంటారని తమను ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే రెండవ సారి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. నిర్వాహకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డిలు వేమిరెడ్డిని , మేకపాటిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ సృజన, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు ధనుంజయరెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్‌కార్పోరేషన్ చైర్మెన్ చిరంజీవిరెడ్డి , మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, చేజర్ల సుబ్బారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి, బండికృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, కొండపల్లి రమేష్‌నాయుడు , అంకినపల్లి నర్సింహారెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లా పురుషోత్తం, వనిపెంట సుబ్బారెడ్డి, తాటిచెట్ల కాలేషా, పల్లా మధు, రాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్ నజీర్, భోజనపుగోపి, జూపల్లి రాజారావ్, ఎం.రాజారెడ్డి , పి.జయంతిరెడ్డి , కాటంరమణారెడ్డి, ఎల్.శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి, ఎల్.సుధాకర్‌రెడ్డి, వంశీరెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, ఇఒ శ్రీనివాసులురెడ్డి, కావలి డియస్పీ వెంకటరమణ, కలిగిరి సిఐ ఫిరోజ్, స్థానిక ఎస్ఐ కోటిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠినచర్యలు

**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పిసి, పిఎన్‌డిటితో వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య హెచ్చరించారు. శుక్రవారం పెంచలయ్య చాంబర్‌లో లింగ నిర్ధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లింగ నిర్ధారణ చేసిన వైద్యులకు, మొదటి విడత తప్పుకు 3ఏళ్ళు, జైలుశిక్ష, రూ.50వేలు జరిమానా, రెండవసారి తప్పు చేస్తే , 5ఏళ్ళు జైలుశిక్ష , లక్ష రూపాయలు జరిమానా వేయడమే కాకుండా, ఆ వైద్యుడి, వైద్య పట్టాన్ని రద్దు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. చట్ట నిబంధనలకు లోబడి స్కానింగు సెంటర్లను నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు బృందాలుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## ఆదానీ వరల్డ్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు




**ముత్తుకూరు, జనవరి12, ప్రభాతవార్త** ఆదానీ వరల్డ్ స్కూల్లో సంక్రాంతి,జాతీయ యువజన దినోత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఉత్సవాల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరాయాల మాట్లాడుతూ భారతదేశ ఔనత్యాన్ని దశదిశలా చాటిచెప్పిన మహనీయుడు,తన సూక్తులతో యువతరాన్ని ఉత్తేజపరిచి వారిలో స్ఫూర్తిని నింపి చైతన్యమూర్తి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తూ ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు.సంక్రాంతి అనగా నూతన క్రాంతి,సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకరసంక్రమణం అంటారు. మొదటి రోజు భోగి, రెండవరోజు మకర సంక్రాంతి,మూడవరోజు కనుమ జరుపుకుంటారని ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాలలో పల్లెటూరు వాతావరణం సృష్టించి రైతుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.విద్యార్థినీ విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.చిన్నపిల్లలకు భోగిపళ్ళు పోసి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరియాల సత్యనారాయణ,ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నిర్వహణ కోసం అధికారుల నియామకంపై కసరత్తు



**నెల్లూరు అర్బన్, జనవరి12,ప్రభాతవార్త** ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులందరూ సమన్వయంలో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి లవన్న అన్నారు.శుక్రవారం అయన ఎన్నికల నోడల్ అధికారులు,కోఆర్డినేటింగ్ అధికారులు,సపోర్టింగ్ అధికారుల నియామకం కోసం జిల్లా అధికారులతో చర్చించారు.ఎన్నికల సక్రమంగా శాంతియుతంగా పగడ్బందీగానిర్వహించడానికి అనువుగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,ట్రైనింగ్ మేనేజ్మెంట్,మ్యాన్‌పవర్, ఎంసిఎంసి,మైక్రోఅబ్జర్వర్,ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్,మెటీరియల్ మేనేజ్మెంట్,మ్యాన్‌పవర్, ఎన్నికల నిర్వహణ కోసం అధికారుల నియామకంపై జిల్లా అధికారులతో చర్చించి కసరత్తు చేశారు.ఈ సమావేశంలో నుడా వి.సి బాపురెడ్డి,జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి,పిడిఆర్‌డిఏ సాంబశివారెడ్డి,జిల్లా ట్రోన్స్పోర్ట్ అధికారి చందర్,ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య,డిఈఓ గంగాభవాని,డిసిఓ సుధాభారతి,పిడిఏపిఎంఐపి శ్రీనివాసులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి అంత్యక్రియలకు మినిస్టీరియల్ అసోసియేషన్ ఆర్థిక సహాయం



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి12,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో గత 30సంవత్సరాల నుండి వివిధ విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం ఇంజనీఇంగ్ విభాగంలో సూపరింటెండ్‌గా పనిచేస్తున్న వై.చెంచయ్య చికిత్స పొందుతూ ఆకస్మాత్తుగా మరణించినందుకు వారి కుటుంబసభ్యులకు మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున రూ.20,000/- అంత్యక్రియలకు తక్షణ ఆర్థిక సహాయం కింద అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషనర్ అధ్యక్షులు సీనయ్య,నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లా,సూపరింటెండ్ ప్రవీణ్,అసోసియేషన్ సభ్యులు సీహెచ్ రవి,వరప్రసాద్,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**నెల్లూరు క్రైమ్, జనవరి 12, ప్రభాతవార్త** కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించవద్దని, కోడి పందాలు నిర్వహించినా, పాల్గొన్న వారిపై కఠినచర్యలు తప్పవన్నారు. ప్రత్యేక బృందాలతో ఆయా ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీసుపటిష్టనిఘాఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సంప్రదాయక్రీడలలో పాల్గొని ఇంటిల్లిపాది పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు, కోడి పందాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తే 112కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మూగ జీవాలను హింసిస్తే అనిమల్ కింద కేసులు నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు.

# మనస్సులేని సోమిరెడ్డికి ఓటు వేస్తే మురిగిపోతుంది



**పొదలకూరు జనవి 12 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో మనస్సులేని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఒక్క ఓటు వేసినా అధి మురిగి పోతుందని రాష్ట్ర వ్యవసాయశాకామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు.శుక్రవారం పొదలకూరులో కాకాణి రమణారెడ్డి స్టేడియం ప్రారంబోత్సవానికి విచ్చేసిన ఆయన బహిరంగ సభలో మాట్లాడుతు పొదలకూరు ప్రాంతానికి చెందిన ఎ ఒక్కరైనా తెలుగుదేశానికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఓటు వేస్తే అది మురిగి పోతుందని అన్నారు. పొదలకూరు ప్రాంత అభివృద్దికి అన్ని రకాలుగా అడ్డుపడ్డాడని అనేక విషయాలను ఆయన గుర్తు చేస్తు అడ్డుపడ్డ విషయాన్ని వివరించారు.ఇదే స్టేడియాన్ని ప్రారంభించడానికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎన్నో అడ్డంకులు సృష్టించాడని ఎట్ట కేలకు ప్రారంభించామని ఆయన తెలిపారు. పొదలకూరు ప్రాంతంలో నిరంతరం అభివృద్ది కోసం తాను తహతహలాడతానని అభివృద్దిని పక్కన బట్టి అడ్డుకోవడానికి ప్రాధన్యత ఇచ్చాడని ఇది సోమిరెడ్డి మనస్తత్వం అని వ్యాఖ్యానించారు.సమగ్ర అభివృద్ది జరగాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ప్రాంతంలో అన్ని రంగాలలో అభివృద్ది సాదిస్తేనే అది సాద్యమౌతుందని అందుకే అన్ని వర్గాల వారిని ప్రోత్సహించుకుంటు ఎన్నెన్నో అభివృద్ది కార్యక్రమాలను ప్రారంభించి శంకుస్దాపన చేసి అభివృద్ది కంటికి కనబడేట్టు చేస్తున్నానని అన్నారు.తెలుగుదేశం పార్టీకిగాని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి గాని ఒక్క ఓటు వేసినా అది మురిగి పోతుందని పొదలకూరు ప్రాంత వాసులు గుర్తించుకోవాలని ఆయన ఓటర్లకు సూచించారు.తాను ప్రతిపక్ష ఎమ్మేల్యేగా ఉన్న సమయంలో పొదలకూరు ప్రాంత అభివృద్ది కోసం అలనాటి మంత్రి అచ్చంనాయుడ్ని సంప్రదిస్తే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒప్పుకోవడం లేదని తేల్చి చెప్పాడని లేకపోతే ఇంతటి బహుత్తర కార్యక్రమం ఎప్పుడో జరిగేదని ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. ఈస్టేడియం నిర్మాణానికి తన తండ్రి కాకాణి రమణారెడ్డి స్దల దాత కావడం అపైన నిర్మాణం కోసం ఇన్ని ఏళ్ళు పోరాడాల్సి వచ్చిందని ఈ మొత్తాన్ని క్షుణ్ణంగా గమనించిన స్వర్గీయ దుర్గా ప్రసాద్,ప్రస్తుతం ఎంపి గురుమూర్తి స్దానక ప్రజాప్రతినిదులు కోరిక మేరకు కాకాణి రమణారెడ్డి పేరును సార్దకం చేసేందుకు నిర్ణయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అంటు ఆయన తెలిపారు. స్టేడియం నిర్మాణానికి నిధులు జాప్యం అయినా పొదలకూరు ముస్లీం నాయకుడు తన కుటుంబ మిత్రులు అంజాద్‌బాషా స్వతంత్రంగా సొంత నిధులు వెచ్చిస్తు స్టేడియం నిర్మాణానికి విశేష కృషి చేసినందుకు దన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా అంజాద్‌భాషాను ఆయన అభినందించారు. స్టేడియంలో మరి కొన్ని సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. వైసిపి నాయకులు,ప్రజాప్రతినిదులు అధికారులు పాల్గోన్నారు.

### పొదలకూరులో కాకాణి రమణారెడ్డి స్టేడియం ప్రారంభం

పొదలకూరు ప్రాంతవాసుల పాతికేళ్ళ కల కాకాణి కుటుంబ ఉదారంతో సాకారం అయింది. పొదలకూరు తోపాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన విద్యార్దులు,యువత క్రీడాకారులు ఎప్పుడు,ఎప్పుడు అని ఎదురు చూస్తున్నారు.కాకాణి స్టేడియం ప్రారంభం అయింది.ఈ స్టేడియంను రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రారంభించారు. 1999 వ సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో అప్పటి అభ్యర్దికి మద్దతు తెలుపుతు ప్రచారానికి వచ్చిన కాకాణి ఈప్రాంతం వాసులకు తమకు మినిస్టేడియం నేర్మించాలని విజ్ఞప్తి చేశారు.దీంతో ఆయన అప్పటి నుండి ప్రయత్నాలు ప్రారంభించారు.

ఈనేపద్యంలో మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సదాశయంత పొదలకూరు మాజీ సమితి అద్యక్షులు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి తండ్రి దివంగత నేత కాకాణి రమణారెడ్డి ఈ స్టేడియం నిర్మాణానికి 2008 సంవత్సరంలో తన స్దలంతోపాటు 25 కోట్ల రూపాయాలు విలువైన 11 ఎకరాల స్దలాన్ని స్వీకరించి ఇచ్చారు. అప్పటిలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న కాకాణి గోవర్దన్‌రెడ్డి జెడ్పి సాదరణ నిధులతో ఈ స్టేడియం స్దలానికి చుట్టు ప్రహరి నిర్మాణం పూర్తి చేయించారు. భవన నిర్మాణం కొంత వరకు చేపట్టిన తరువాత కొన్ని అవంతారాల కారణాంగా పనులు నిలిచిపోయాయి.టిడిపి హయాంలో ప్రతిపక్ష శాసనభ్యునిగా ఈ స్టేడియం పనులు పూర్తి చేసేందుకు చేసిన ప్రయత్నలు పలించలేదు.ఈనేపద్యంలో అధికార పార్టీ శానససభ్యునిగా,మంత్రిగా నిధులు మంజూరు చేయించారు.దీంతో స్టేడియం నిర్మాణ పనులు పూర్తి కావడంతో తుది మెరుగులు దిద్దుకొని ప్రారంభం అయింది. ఈ స్టేడియంలో క్రీడాకరులకు అవరసరమైన అన్ని సౌకర్యాలు కల్పించారు.

# సంస్థ పరిధిలో రూ 6 వేల కోట్లు విద్యుత్ బకాయిలు



**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** విద్యుత్ బకాయిలపై అతసత్వం ఎందుకు.. డిష్ బిల్ ఒక నెల కట్టకపోతే సంబంధింత సంస్థ వారు సరఫరా నిలిపి వేస్తారు కదా.. ఆ విధంగా ట్రాన్స్‌కో సిబ్బంది ఎందుకు చేయడం లేదు. ఇంత మొత్తంలో బకాయిలు ఎందుకు ఉన్నాయి.. ఇష్టం ఉంటే పని చేయండి.. కష్టంగా ఉంటే వేరే ప్రాంతాలకు వెళ్లిపోవాలంటూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ హెచ్ఆర్‌డీ డైరెక్టర్ ఎన్‌వీఎస్ సుబ్బరాజు ట్రాన్‌కో అధికారులపై విరుచుకుపడ్డారు. కోవూరులోని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంది సిబ్బంది ఉన్నారు.. ఏం చేస్తున్నారు.. పనులు చేయరు.. ఎన్ని సర్వీసులకు ఎంతమంది సిబ్బంది కావాలి.. ఒక నెల బిల్లు సక్రమంగా చెల్లించకపోతే ఎందుకు కట్ చేయరు అంటూ ఆయన పేర్కొన్నారు. ఎవరు కూడా తనకు హరికథలు చెప్పవద్దని, ఎవరి విధులు వారు సక్రమంగా చేపడితే ఎందుకు బకాయిలు ఉంటాయన్నారు. ప్రతి ట్రాన్స్‌కో ఏఈ వారి వారి పరిధిలో జనవరి 20వ తేది లోగా బకాయిల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ పెట్టాలన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్స్ ఎక్కువగా ఉన్నాయని, దీని వలన సంస్థ ఎక్కువగా నష్టపోతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ట్రాన్స్ ఫార్మర్స్ ఫెయిల్యూర్స్ తగ్గించకపోతే సంబంధిత అధికారులకు ఫెనాల్టీ ఖర్చుగా విధించడం జరుగుతుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా చేయాలన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్లు ఫీల్డ్‌లోకి వెళ్లి వాస్తవ పరిస్థితులు తెలుసుకుని దానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన సరఫరా ఇవ్వాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు మనము ఎప్పుడు అందించగలమో అప్పుడే సంస్థకు మంచి పేరు వస్తుందన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాల వలన కుటుంబ మొత్తం ఇబ్బంది పడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎల్‌సీలు తీసుకునే సమయంలో ట్రాన్స్‌కో సిబ్బంది ఒకసారి పరిశీలన చేసుకుని పనులు చేపట్టాలన్నారు. తమ సంస్థ పరిధిలో 6 వేల కోట్ల మేరకు విద్యుత్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఈ బకాయిలను సకాలంలో వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిలు రాబట్టడం సంస్థ ఉద్యోగుల ప్రథమ బాధ్యత అన్నారు. ముఖ్యంగా డివిజట్ పేమెంట్లపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం తమ సంస్థ పరిధిలో రైతులకు విద్యుత్ మోటార్ కనెక్షన్ కావాలంటే ఒక నెలలో అందించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. వీరికి డీబీటీ స్కీమ్ చాలా మంచిదని దీని వలన రైతులు ఎంతవిద్యుత్‌ను వాడుకుంటున్నారనే ఖచ్చితమైన సమాచారం తెలుస్తుందన్నారు. రైతులు ఈ పథకంపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. విద్యుత్ కనెక్షన్ కావాలంటే సంబంధిత అధికారికి మీ బ్యాంక్ ఖాతా, ఆధార్, పొలంకు సంబంధించిన పత్రాలు ఇస్తే మీ సర్వీస్ నెంబర్‌కు బ్యాంక్ అకౌంట్ లింక్ అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ రైతునేస్తం అనే యాప్‌ను రూపొందించిందన్నారు. ఈ యాప్ ద్వారా వ్యవసాయ కనెక్షన్ కావాల్సిన రైతులు ఈ యాప్‌లో దరఖాసునత చేసుకుంటే అంచనాలు వేసి యాప్‌లోనే తెలుపుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా ట్రాన్స్‌కో శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు విజయన్, కోవూరు ట్రాన్స్‌కో విద్యుత్ సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. విజయకుమార్‌రెడ్డి, డీఈలు సతీష్, సునీల్, సీనయ్య, వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ అబీదా, అసిస్టెంట్ టెక్నికల్ ఇంజనీరు మెహబత్ సింగ్ తేజా శృతి, కోవూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోని బుచ్చి, ఇందుకూరుపేట, కోవూరు, రాజుపాలెంకు సంబంధించిన ట్రాన్స్‌కో ఏఈలు ఉన్నారు.

# యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు



**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** జిల్లాలో ప్రస్తుత సీజన్‌లో రైతులకు ఎరువులు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా యూరియా విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు రైల్వే యార్డ్ నుంచి ఆర్‌బీకేలకు పంపేందుకు సిద్ధంగా ఉన్న యూరియా లోడ్ లారీలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15వ తేది లోగా మొత్తం 11600 మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని, ఇందులో 10 వేల మెట్రిక్ టన్నులు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు పంపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం 2500 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందన్నారు. రైతులు కూడా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి ఈ రబీ సీజన్‌లో యూరియా ఎక్కువగా వాడకుండా సమతుల్యంగా వాడుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. దీంతో పాటు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలన్నారు. తమ ఇష్టానుసారంగా ఎరువులు వాడడం వలన చీడపీడల ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం పడుగుపాడు రైల్వే యార్డ్‌లో రేక్ ఇన్‌చార్జిగా కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాతను నియమించడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట మార్క్‌ఫెడ్ డీఎం ఎస్. పవన్‌కుమార్, సీనియర్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసులు, కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, తదితరులు ఉన్నారు.

# కుల్లూరు వాతావరణం సొంత గ్రామాన్ని తలపించింది



**కలువాయి జనవరి 12 ప్రభాతవార్త** ఉద్యోగరిత్యా కొంత కాలం నుండి సొంత ఊరికి వెళ్లలేనిప్పటికి కుల్లూరు గ్రామ వాతావరణం తన సొంత గ్రామ వాతావరణాన్ని తలపించిందని జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ తెలిపారు. మండలంలోని కుల్లూరు గ్రామ పంచాయితీలో రాజుపాళెం వెంకటరెడ్డిపల్లి కుల్లూరు గ్రామాలలో మూడు రోజుల నుండి సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించురొని రంగవల్లుల పోటీలను మాజీ ఎంఎల్‌సి వైసిపి సీనియర్‌నాయకులు మాదాసు గంగాధరం కుల్లూరు గ్రామ దత్తత స్వీకరిణి మదాసు మలిన్నమ్మ దంపతులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలలో 7 వందల మందికి పైగా మహిళలు పాల్గోని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతి ప్రదానం చేసే కార్యక్రమాన్ని ముఖ్య అతిధులుగా జాయింట్ కలెక్టర్ కూర్మానాద్,జిల్లా అటవీశాఖాధికారి ఆవుల చంద్రశేఖర్లు పాల్గోని ప్రధమంగా గెలుపొందిన 8 మందికి ద్వీతీయ స్దానంలో గెలుపొందిన వారికి,తృతీయ స్దానంలో గెలుపొందిన పది మందికి బహుమతి ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలలో పాల్గోన్న 7 వందల మందికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. తెలుగుసాంప్రదాయాలకు వన్నెతెచ్చే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అదే విధంగా పల్లె వాతావరణంలో సంక్రాంతి సంబరాలకు పెద్దఎత్తున ప్రాధాన్యతనిచ్చి నిర్వహించిన మాదాసు దంపతులను ఆయన అభినందించారు. గ్రామానికి ముందుగా వచ్చిన అతిధులను స్దానిక అచ్యుత్‌స్వామి దేవస్దానం నందు అభియాంజనేయస్వామి సన్నిదినందు పూజలు నిర్వహించి వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు.ఈకార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ మాదాస్ యాజ్ఞపవన్, తహసిల్దారు జి .స్వర్ణ, గ్రామ సర్పంచ్ అంకయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు రాజారావు గ్రామస్తులు పాల్గోన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సైదాపురం, జనవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న హైస్కూల్ నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల జనసేన కన్వీనర్ దేవర పవన్‌కళ్యాణ్ తెలిపారు. శనివారం ఉదయం 8గంటల నుంచి ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయని, మొదటి విజేతకు రూ.3016, రెండో విజేతకు రూ.2016, మూడోవిజేతకు రూ.1016 నగదును బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు.

## నానో ఎరువులపై అవగాహన



**తోటపల్లిగూడూరు, జనవరి 12, ప్రభాతవార్త** మండలంలోని వరకవిపూడి, వరిగొండ గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఇందుకూరుపేట ఏడీఏ రాజకుమార్, ఆత్మ డీపీడీ శివనారాయణ, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్‌కుమార్, డీఆర్‌సీ సెంటర్ వ్యవసాయాధికారి మధురిమ, స్థానిక ఏవో శిరీషరాణి, ఇఫ్కో కంపెనీ మేనేజర్ లక్ష్మీనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు వైష్ణవి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసన్న పాల్గొన్నారు. ఈ రెండు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ విక్షిత భారత్ సంకల్ప యాత్రలో రైతులు విరివిగా పాల్గొని పీఎం కిసాన్, సాయిల్ హెల్త్ కార్డుల గురించి, నానో ఎరువుల గురించి వరకవిపూడి సర్పంచ్ విసనాక రమేష్‌రెడ్డి వ్యవసాయ పొలంలో నూతనంగా వచ్చిన నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులను పంటలపై పిచికారి చేసుకొని వ్యవసాయ ఖర్చు తగ్గించుకోవాలని తెలిపారు. అదే విధంగా డ్రోన్లు రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, కూలీలు ఎక్కడైతే ఎక్కువ దొరకరో అటువంటి ప్రదేశాల్లో ఈ డ్రోన్లు వినియోగించుకుంటే టైమ్ ఆదా చేయవచ్చని వ్యవసాయ పెట్టుబడి తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు.

## అమరావతి స్కూల్‌లో జాతీయ యువజన దినోత్సవం



**పొదలకూరు జనవరి 12 ప్రభాతవార్త :** పట్టణంలోని అమరావతి ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.సురేష్ మాట్లాడుతు రామకృష్ణ పరమహంసకు ప్రియశిష్యుడని వేదంత,యోగా , తత్వశాస్త్రాలలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత అద్యాత్మిక వ్యక్తి అని భారతదేశ చరిత్రలోనే ఒక ప్రముఖ వ్యక్తిని భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా,ఇంగ్లాండ్‌లలో యోగా వేదంత శాస్త్రములను తన ఉపన్యాసాల ద్వారా తెలియజేశాడని హిందుమత ప్రాశశ్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారని తెలియజేశారు. స్వామిజి ఉపన్యాసాలకు ఎంతో మంది శిష్యులయ్యారని తెలిపారు.నరేంద్రుడు యువతకు లెండి,మేల్కొండి మరియు గమ్యం చేరే వద్ద ఆగవద్దు అని దిశానిర్దేశం చేశారని తెలిపారు. కావునా యువకులందరు నరేంద్రుని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద బాటలో యువత పయనించాలి



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత పయనించాలని కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పిలుపునిచ్చారు. కావలి రెడ్‌క్రాస్‌లో శుక్రవారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడారు. యువత నిస్వార్ధంగా సేవలందించాలన్నారు. ఆయన బాట అందరికి అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల యువతతో అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. వారంలో 500 మంది కొత్త రక్తదాతల్ని సమీకరిస్తామన్నారు. ప్రతిభ వున్న యువతను గుర్తించి సత్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్శిటీ పిజి సెంటర్ అధ్యాపకురాలు డాక్టర్ మీసాల సుశీలను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన రక్తదాన కార్యక్రమంలో జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎ.వి.హనుమకుమార్ 61వ సారి, సోమనాథ్ 9వ సారి, బాలసాయి 7వ సారి రక్తదానం చేశారు. వారిని పాలకమండలి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, కె.హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, పల్లకి లోకేశ్వరరెడ్డి, పసుపులేటి సాయికుమార్, బి.ఎస్.ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరిలో విపిఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్ ప్రారంభం



**ఉదయగిరి,జనవరి12,ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి మండలంలోని పలు ప్రాంతాల్లో విపిఆర్ అమృతధార ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కుర్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి సంయుక్తంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం కొరకు విచ్చేసిన వారిని మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పూలవర్షంలో తడిసి ముద్దఅయ్యే విధంగా పూలు కరిపిస్తూ డిజె సౌండ్‌లు,బ్యాండ్ బజాల,టపాసులు,ఉదయగిరి పట్టణం అంతా బ్యానర్లతో వైసీపీ జెండాలను ప్రతిచోటా ఏర్పాటు చేసి ఆయనకు ఘనస్వాగతం ఏర్పాటు చేశారు.వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉదయగిరి నుండి కుర్రపల్లి బయలుదేరి వెళ్లి అక్కడ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు.శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని సాధరంగా ఆహ్వానించి వారిని సత్కరించారు.కుర్రపల్లి గ్రామప్రజలకొరకు స్వచ్ఛమైన తాగునీటి కొరకు ఉచితంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ గురించి అక్కడి ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.జీవినాధారమైన నీటిని తమకు అందించేందుకు కృషి చేసిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అక్కడి నుండి బయలుదేరి వచ్చిన వారుఇరువురు ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో గాజుల తాజుద్దీన్,షర్ఫుద్దీన్ ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ క్రమంలో వైసీపీ యువనాయకులు,కార్యకర్తలు మేకపాటి రాజ గోపాల్ొడ్డికి,వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ బస్టాండ్ సెంటర్‌ను హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత 40సంవత్సరాల నుండి తన అన్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి కంటికి రెప్పలా కాపాడినఉదయగిరి నియోజకవర్గం ఇప్పుడు నా భుజాలపై మోపాడని తెలిపారు.వ్యక్తిగత బాధ్యతలు లేని నేను ఉదయగిరి నియోజకవర్గ కుటుంబం కొరకు నా శేష జీవితాన్ని అంకితం చేశానని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి కోసం అన్న మాట నమ్మిన సిద్ధాం,సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడతానని ఆయన తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ సామ్రాట్ జగనన్న ఆశీస్సులతో నెల్లూరు ఎంపీగా పోటీ చేయనున్న అన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.పార్టీ కోసం ఎంత త్యాగానికైనా సిద్ధమైయ్యే నాయకుల్లో చేజర్ల సుబ్బారెడ్డి కూడా ఒకరని ఇలాంటి ఘనస్వాగతం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అందించినందుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు.అనంతరం చేజర్ల సుబ్బారెడ్డి నివాసంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు ఇరువులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి,కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి,గాజుల తాజుద్దీన్,మాజీ జడ్పీటీసీ గురవారెడ్డి,వైస్‌ఎంపీపీ గుంటపల్లి మాలకొండయ్యచౌదరి,వైసీపీ నాయకులు పాముల రమణయ్య,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లూరిరాజు,పాలగిరి ముద్దు కృష్ణంరాజు,మైనార్టీ వైసీపీ సెల్ నాయకుల అలీభాయ్,దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి,అంకినపల్లి వెంకటేశ్వర్లురెడ్డి,చింతా సుబ్బారెడ్డి,అక్కి బాస్కర్‌రెడ్డి,ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డికి ఘనస్వాగతం పలికిన మేకపాటి



**దుత్తలూరు,జనవరి12,ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు,వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి దుత్తలూరు పార్టీ కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు.వివిధ కార్యక్రమాలపై ఉదయగిరి నియోజకవర్గానికి విచ్చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో దుత్తలూరు మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి,మండల జెసిఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు పూలగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నేతలు,సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయం కావాలి



**కలిగిరి, జనవరి12, ప్రభాతవార్త;** స్వామి వివేనాందుడి జీవితం, ఆయన స్ఫూర్తి ప్రతిఒక్కరికీ ఆదర్శం కావాలని బారతీయ జనతాపార్టీ రాష్ట్రకౌన్సిల్ సభ్యులునందనవనం ప్రబాకర్‌రావు తెలిపారు. శ్రీ స్వామి వివేకానందుని 162వ జయంతి సందర్భంగా కలిగిరిలోని వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలోప్రభాకర్‌రావు మాట్లాడుతూవజ్రసంకల్పం,కృషి, పట్టుదల, ఆత్మవిస్వాసం,విజయసాధనలకు సోపానాలని మనస్సు బలహీన పరిచే ఏసమస్యను దరిచేరనీయ వద్దనిస్వామి వివేకానందుడు నమ్మే వాడన్నారు. అదే మార్గంలో పయనించి ఇతరులకు ఆదర్శంగా నిలేచేవారని అలాంటి మహానేత అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందాలను ఇతరులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిసి.నరిశింహారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామ్‌మోహన్, శ్రీనివాస్,మాల్యాద్రి, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మహిళల క్రీడా పోటీలు



**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం కోవూరు మండలంలోని 16 సచివాలయాలకు సంబంధించిన మహిళా క్రీడాకారులకు ఖోఖో , కబడ్డీ, వాలీబాల్ మండలస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని 16 సచివాలయాలకు సంబంధించిన మహిళా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, ఏపీఎం వెంకటస్వామి, ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, మధుసూదన్‌రావు, రమేష్‌బాబు, డెలీలా, పీఈటీ వెంకటసుబ్బమ్మ, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, సీసీలు రాము, సౌరీ, పద్మ, వసంత, తదితరులు ఉన్నారు.

## సోమిరెడ్డితో భేటీ అయిన సుధామాధవ్



**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి, మాజీఎమ్మెల్సీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో శుక్రవారం అల్లీపురంలోని సోమిరెడ్డి నివాసంలో సర్వేపల్లి నియోజకవర్గ కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షుడు బెల్లపు సుధామాధవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాపు సంక్షేమ ప్రతినిధులతో పలు అంశాలపై చంద్రమోహన్‌రెడ్డి చర్చించాడు. ఈ భేటీలో ఆయనతోపాటు ఆ సంక్షేమ నాయకుడు మద్దినేటి శరత్, తోటపల్లి గూడూరు మండలం కాపు సంక్షేమసేన అధ్యక్షుడు మద్దినేటి ప్రసాద్, వెంటకగిరి కాపు సంక్షేమసేన అధ్యక్షుడు సుసర్ల శ్రీహరి, తోటపల్లి గూడూరు జనసేనపార్టీ నాయకుడు రవి, శ్రావణ్, సుధాకర్, సునీల్, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విద్యుత్‌కి అంతరాయం

**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని 33/11కేవి వైఎమ్‌సిఏ సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవి సండే మార్కెట్ ప్రాంతంలో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లకొమ్మలను తొలగించేందుకు శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, పొగతోట, బృందావనం, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు, విద్యుత్ వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్ అధికారి ఏ సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కావలి 19వ వార్డులో దొంగ ఓట్లపై చర్యలు చేపట్టాలి



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 19వ వార్డులో దొంగ ఓట్లు రాజ్యమేలుతున్నాయని వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ వార్డులో ఎక్కువ శాతం చెన్నై ప్రాంతానికి చెందిన ఓట్లు వున్నాయన్నారు. వివిధ చేతి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వీరంతా చెన్నైలో నివాసం వుంటూ అక్కడ ఓటు హక్కు కలిగి వున్నారన్నారు. కావలిలో కూడా వారందరికి ఇక్కడ ఓటు హక్కు వుందన్నారు. బిఎల్‌వోలకు ఎన్నిసార్లు చెప్పినా దొంగ ఓట్లను తొలగించలేదన్నారు. ఈ జిల్లాలో ఎక్కువ మంది రెండు చోట్ల ఓట్లు కలిగి వున్నారన్నారు. రానున్న ఎన్నికలలో దొంగ ఓట్లు వేసేందుకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఏగూరి కోరారు.

## సుజిత్‌రెడ్డికి ఘన సన్మానం



**కోవూరు జనవరి 12 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ యువజన విభాగం సభ్యులు రాష్ట్ర వ్యవసాయ మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కుమారుడు సుజిత్ కుమార్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జడ్‌పిటిసి సభ్యులు శ్రీలత శాలువా బొక్కేతోఘనంగా సత్కరించారు.రానున్న రోజులలో సుజిత్‌రెడ్డి మరిన్ని పదవులు పొందాలన కాంక్షించారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మిషన్ డైరెక్టర్ రవీంద్ర,మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, నేతలు రాజశేఖర్,మున్వర్‌కాన్,గోవిందు ,తులసి, తదితరులున్నారు.

## స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



**కావలి రూరల్, జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం కావలి ట్రంకురోడ్డులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా వుండి స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు దేశభక్తితో దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, బాలికా సంరక్షణపై అవగాహన సదస్సు




**నెల్లూరు టౌన్, జనవరి 12, ప్రభాతవార్త :** మహిళా శిశు సంక్షేమ శాఖలో మిషన్ వాత్సల్య పథకం ద్వారా బేటీ బచావో బేటీ పడావో స్కీం గురించి వీఆర్‌సీ గ్రౌండ్‌లో సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ మీద శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీబీబీపీ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే బాల్య వివాహాలు, బాలిక సంరక్షణకు సంబందించిన శానిటైజేషన్ ప్రోగ్రామ్‌నె నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మహిళ సంరక్షణ అధికారులు, ఆశా కార్యకర్తలు, పట్టణ సమాఖ్యలు హాజరయ్యారని వీరందరికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.

## గండిపాలెం గ్రామ రెసిడెన్షియల్ స్కూల్లో ఉద్యోగాలకు దరఖాస్తు

**ఉదయగిరి,జనవరి12,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలోగల రెసిడెన్షియల్ పాఠశాలలో గెస్ట్ ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాల్సిందిగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జె.పుష్పరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రతికా ప్రకటన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలురకు ఇంగ్లీష్ మీడియంలో బోధించేందుకు పి.జి.టి జీవశాస్త్రం,భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు కావాలని తెలిపారు.పోస్టు గ్రాడ్యుయేషన్ బియిడి.టెట్ అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఆసక్తి కలిగినఅభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోపల తమ పూర్తి వివరాలతో కూడిన అప్లికేషన్ ఫామ్,అర్హతలు గల జిరాక్స్ పత్రాలతో పాఠశాలను సంప్రదించాలని కోరారు.జిల్లా ఉపవిద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు,రాతపరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు.

## విపిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గండిపాలెం వైసీపీ నాయకులు




**ఉదయగిరి,జనవరి12,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి,ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి వైస్ ఎంపీపీ,జిఎమ్‌కె ట్రస్ట్ అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి,మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. ఉదయగిరి నియో జకవర్గంలోని నల్లబోతులవారి కాలనీలో ఏర్పాటు చేసిన విపిఆర్ ఫౌండేషన్ మినిరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రార ంభించేందుకు ఉదయగిరి నుండి గండిపాలెం మీదుగా వెళుతున్న ఆయనను గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారు ఇరువురిని పూలమా లలు, శాలువాలతో సత్కరించారు.కాసేపు రాజకీయా లపై చర్చించిన వారు ఇరువురు అనంతరం ప్రారం భోత్సవ కార్యక్రమానికి వెళ్లారు.ఈ సందర్భ ంగా గుంటు పల్లి మాలకొండయ్య చౌదరి మాట్లాడుతూ ఉదయగిరి నియో జకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగో పాల్‌రెడ్డిని ఆయన నివాసంలో కలవడం కూడా జరిగిందని,మండల రాజకీయాలపై చర్యలు జరిపిన అనంత రం పంచాయతీ సమస్యలపై చర్చించామని ఆయన తెలిపారు. అంతే కాకుండా వైసీపీ పార్టీకి ఎంతో అండగా ఉంటున్న కార్యకర్త షేక్.గఫూర్ మరణం మారు తీరని దిగ్భ్రాంతికి గురి చేసింద న్నారు.వారి కుటుం బసభ్యు లను పరామర్శించి గఫూర్‌కు ఘన నివాళ్లు అర్పించారు.వారి కుటుంబానికి మాతోపాటు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.వేముల ప్రభాకర్‌రెడ్డి,మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సన్మాన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి,గండిపాలెం సర్పంచ్‌గొల్లపల్లి కల్పన,అడుసుమల్లి వెంకటేశ్వర్లు, గోపి, పాములరాజా,మాధవ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి,జనవరి12,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయగిరి కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దుద్దుకూరు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘన ంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుద్దుకూరు రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ 52వ జన్మదిన వేడుకలను భారీ కేక్ కట్‌చేసి కాంగ్రెస్ పార్టీ అభిమానుల మధ్య కోలాహలంగా జరుపుకున్నామని తెలిపారు.బడుగు,బలహీన వర్గాల కోసమే స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడుప్రజలకు ఎప్పుడు ఏది అవసరమైనా వెంటనే స్పందించి వారి అవసరాలను తీరుస్తూ దేశాభివృద్ధికి ఎంతగానో పాటు బడిన ఏకైక పార్టీ కాంగ్రెస్‌పార్టీ అని తెలిపారు.అలాంటి గొప్ప పార్టీని ఎవ్వరూ మరువకూడదని తెలిపారు. బడుగు,బలహీన వర్గాలవారు స్వతంత్రంగా జీవించింది ఒక్క కాంగ్రెస్ పార్టీప్రభుత్వంలోనేనని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరికి స్వేచ్ఛను సమాన హక్కుగా అందించే కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికారంలోకి వచ్చి తీరుతుందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రికెట్ విజేతలను అభినందించిన అధికారులు



**ఉదయగిరి,జనవరి12,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి క్రికెట్ పోటీల్లో గెలిచిన విజేతలను ఉదయగిరి తహశీల్దార్ రెడ్డి సానా శ్రీనివాసులురెడ్డి,ఎమ్ఈవో తోట శ్రీనివాసులు,అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి బిట్-1,బిట్-3 రెడ్‌రోజ్ క్రీడాకారుల మధ్య క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ ఎంపిక విధానంలో నెలకొని ఉన్న సమస్యలను అధికారులు సామరస్యంగా తీర్చగలిగారని తెలిపారు.కొన్ని మండలాల్లో గత రెండురోజుల నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల్లో కొందరి రాజకీయ జోక్యంతో క్రీడాకారుల మధ్య తలెత్తిన వివాదాలు సమస్యలను తెచ్చిపెడుతుండడంతో అలాంటి పరిస్థితి రాకూడదని ముందుగానే చర్యలుచేపట్టిన ఉదయగిరి మండలస్థాయి అధికారులు తగిన పర్యవేక్షణ నిర్వహించి టోర్నమెంట్ సామరస్యంగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.ఉత్కంఠబరితంగా జరిగినఈ ఆటలో ఉదయగిరి బిట్-3 రెడ్‌రోజ్ క్రీడాకారులు విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఈశ్వరమ్మ,ఉదయగిరి ప్రభుత్వఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి.డి.సురేష్,సచివాలయ సిబ్బంది తదితరులు విజేతలను అభినందించారు.

## భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు స్వామి వివేకానంద

**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద 19వ శతాబ్దం భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు, గొప్ప ఆలోచనాపరుడు, యువతకు మార్గనిర్దేశకుడని బిజెపి నేతలు తెలిపారు. కావలి పట్టణం జాతీయ రహదారిపై ఆర్టీసి కూడలిలో వున్న స్వామి వివేకానంద విగ్రహానికి శుక్రవారం బిజెపి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళికృష్ణనాయుడులు మాట్లాడారు. స్వామి వివేకానంద జయంతిని ప్రతి ఏడాది జనవరి 12వ తేది జాతీయ యవజన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సమ్మేళనంలో స్వామి వివేకానంద ఇచ్చిన ఉపన్యాసం అందరిని ఆకట్టుకుందన్నారు. ఒక దేశ బలం, శక్తి యువత చేతుల్లోనే వుంటుందని వివేకానంద తెలిపారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. 21వ శతాబ్దం భారతదేశ శతాబ్దం మోడీ కృషి చేస్తున్నారన్నారు. 2027 నాటికి ప్రపంచంలోనే 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందన్నారు.స్వామి వివేకానంద బాటలో అందరు పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, శ్రీనివాసులు, పరుసు వెంకటేశ్వర్లు, పాతపాటి రమణారెడ్డి, మద్దిశెట్టి నరేంద్ర, తూమాటి తిరుపతిస్వామి, కామినేని ఉదయలక్ష్మి, జలదంకి విజయ్‌కుమార్, కటకం మనోజ్‌కుమార్, దేవుళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**బిట్రగుంట, జనవరి 12 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పడుగుపాడు-కొడవలూరు రైల్వే స్టేషన్ల మధ్య రామన్నపాళెం ఎలెసి గేటు సమీపంలో డౌన్‌లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని జిఆర్‌పి ఎస్‌ఐ అరుణకుమారి తెలిపారు. మృతుడి వయసు 50 నుండి 55 సంవత్సరాల మధ్య వుంటుందని పింక్, తెలుపు గడులు కలిగిన ఫుల్‌హ్యాండ్ షర్ట్, బ్లూకలర్ లుంగీ ధరించి వున్నాడని తెలిపారు. మృతుడి ఆచూకి తెలిస్తే తమకు తెలియజేయాలని కోరారు.

## ఆర్ఎస్ఆర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**బిట్రగుంట, జనవరి 12 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి. ఎన్.రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రంగవల్లుల పోటీలను బిటెక్ విద్యార్థినులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి విడివిడిగా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా సీనియర్ ఉపాధ్యాయినీలు లక్ష్మి, శ్రీలక్ష్మి, గాయత్రిలు వ్యవహరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్, వివిధ విభాగాలధిపతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలను నిర్వహించిన శానం కృష్ణ దంపతులు

**కావలి రూరల్, జనవరి 12 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ 18వ వార్డులో టీచర్ శానం కృష్ణ, దివ్య ప్రణీత దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కులమతాలకు అతీతంగా హిందూ,ముస్లిం మహిళలు 130 మంది పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి ముస్లిం మహిళ సబానా గెలుచుకోవడం చర్చనీయాంశమైంది. ఈ ముగ్గుల పోటీలకు పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ ముఖ్యఅతిథిగా




పాల్గొని ముగ్గులను పరిశీలించి అభినందించారు. మొదటి బహుమతి మిక్సీ, ద్వితీయ బహుమతి కుక్కర్, తృతీయ బహుమతి బియ్యం డ్రమ్ము, 12 కన్సలేషన్ బహుమతులు చీరలు పంపిణీ చేశారు. అంతేకాకుండా పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు స్టీలు బాక్సు అందజేశారు. ఈ బహుమతులు పసుపులేటి సుగుణమ్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం సుగుణమ్మ మాట్లాడుతూ శానం కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. ప్రథమ బహుమతి ముస్లిం మహిళ సబానా గెలుచుకోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఈ వార్డులో ఏ సమస్యలు వున్న మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చేతనైన సహాయం చేస్తానని తెలిపారు. అందరికి అండగా వుంటామని తెలిపారు. శానం కృష్ణ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా 18వ వార్డులో గత పది సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యక్రమంలో నాకు తోడునీడగా వుంటూ నాకు సహాయ సహకారాలు అందిస్తున్న 18వ వార్డు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ముగ్గుల పోటీ కమిటీ సభ్యులు ఆలి, షాకీర్, వలి, జలీల్, గౌస్, షాహుల్, నారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక స్టిక్కర్, క్యాలెండర్ ఆవిష్కరణ

**కావలి రూరల్, జనవరి 12 ప్రభాతవార్త** కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో స్థానిక రవి నర్సింగ్ హోమ్‌లో జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ చేతుల మీదుగా శుక్రవారం స్టిక్కర్, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలు కార్యక్రమాలను తీర్మానించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి చెకుముకి పోటీ పరీక్షల గురించి సమీక్షించారు. ఈ నెల 28వ తేది కావలి ఐయంఎ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలకు కావలి పట్టణం, పరిసర ప్రాంత జనవిజ్ఞాన వేదిక సభ్యులు సహాయ సహకారాలు అందించాలని తీర్మానించారు. అలాగే ఫిబ్రవరి 28వ తేది నిర్వహించనున్న జాతీయ సైన్స్ దినోత్సవానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అనంతరం తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేందుకు, ప్రజల్లో మూఢ నమ్మకాలను అరికట్టడమే జెవివి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కావలి జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాధ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శులు పాపిశెట్టి జానకిరాం, జి.కళ్యాణి, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, సి.కల్లయ్య, సహాయ కార్యదర్శులు కె.జాన్, గుణకల శివయ్య, షేక్ ఖాదర్‌బాషా, కార్యవర్గ సభ్యులు ఎస్.కె.రఫి, ఎస్.స్వర్ణలత, యం.వి.ఎన్.ప్రసాదరావు, మండవ వెంకట రమణయ్య, అమిరిశెట్టి హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం



**వరికుంటపాడు,జనవరి 12,ప్రభాతవార్త :** మండలంలోని నల్లబోతులవారిపల్లి వీపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను రాజ్యసభ సభ్యులు,వైకాపా జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి ల ఆధ్వర్యంలో సర్పంచ్ బందారు రమణమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు 20 కి పైగా వాటర్ ప్లాంట్ లను నిర్మించామన్నారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడిని,ఎంపి గా తనను,ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ని గెలిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమములో మండల నేతలు,నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

## అత్యాచారానికి గురైన దళిత, గిరిజన బాలికల నష్టపరిహార సొమ్ము దారిమళ్లింపు

**కావలి, జనవరి 12 ప్రభాతవార్త** అత్యాచారానికి గురై దళిత, గిరిజన బాలికలకు చెల్లించే నష్టపరిహార సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించడం దుర్మార్గమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. శుక్రవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఈ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేసి ఎస్.మల్లి మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




జిల్లాలో సంవత్సరం నుండి దళిత, గిరిజన మహిళలు, బాలికలు ఫోక్సో చట్టం కింద, ఇతర చట్టాల ప్రకారం అత్యాచారాలకు గురైన వారికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 36 లక్షల రూపాయలను బాధితులకు అందజేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 36 మంది బాధితులు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వారికి నష్టపరిహారం అందలేదన్నారు. కావలి డివిజన్‌లో 17 మందికి నష్టపరిహారం అందలేదన్నారు. ఎన్నిసార్లు కలెక్టర్ చుట్టు తిరిగినా నిధులు లేవని చెబుతున్నారన్నారు. జగనన్న ప్రభు త్వానికి కనీసం మాన మర్యాదలు కూడా తెలియవన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం కోట్ల రూపాయలు ఇస్తున్నా రన్నారు. ఈ విషయం గవర్నర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ చట్ట పరిధిలో అత్యాచారానికి గురైన బాధితులకు వారి ఖాతాలలోనే కేంద్ర ప్రభుత్వ నిధులు జమ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చౌటూరి వెంకటరత్నం, జరుగుమల్లి విజయరత్నం, జెడ్డా వాసు, ముక్కు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురంలో భారీగా మానవహారం



**సైదాపురం, జనవరి 12, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని భారతరత్న డాక్టర్ బీఆర్ అంబ ేద్కర్ విగ్రహం వద్ద సామాజిక సమత సంకల్ప కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి మీసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం భారీ మానవహారం, కోలాటం, నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల సమానత్వం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాధించి ఇచ్చిన అన్ని వసతులను వినియోగించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అమరావతిలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం స్మృతివనం ప్రారంభోత్సవం ఈనెల 19వ తేదీన జరుపుటకు తలపెట్టిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో పురుషోత్తం శివకుమార్, వైద్యులు జనార్ధన్, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, ఉప సర్పంచ్ బొలిగర్ల శివకుమార్‌యాదవ్, సచివాలయ సిబ్బంది, పొదుపు మహిళలు, వైఎస్సార్ క్రాంతి పథం సభ్యులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేపై అవగాహన సదస్సు



**సైదాపురం, జనవరి 12, ప్రభాతవార్త** స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు 19 సచివాలయాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లకు కులగణన సర్వేపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మండలంలో కులగణన సర్వే జరుగుతుందని, ఈసర్వేను వందశాతం పూర్తి చేయాలని సూచించారు. కులగణన సర్వేపై పలు సూచనలు, సలహాలను వారికి ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో పురుషోత్తం శివకుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు

**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ .జాతికి చేసిన సేవలు అజరామమని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19వ తేది విజయవాడలో సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా జన్ భాగీదారీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని దశదిశలా వ్యాపించేందుకే ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, విజయసేనారెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటస్వామి, ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, మధుసూదన్‌రావు, రమేష్‌బాబు, డెలీలా, పీఈటీ వెంకటసుబ్బమ్మ, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, సీసీలు రాము, సౌరీ, పద్మ, వసంత, తదితరులు ఉన్నారు.

## యూరియా విషయంలో ఆందోళన వద్దు

**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** మండలంలోని రైతాంగం యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు



వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించి తప్పక ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ ఈ వారంలోగా అన్ని ఆర్‌బీకేలకు యూరియా పుష్కలంగా అందించేలా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి పలు సూచనలు చేశారు.

## ఆకట్టుకున్న మానవహారాలు

**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** జన్‌భాగీదారీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు , వివిధ శాఖల అధికారులు, పొదుపు మహిళలు, సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీహరి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, విజయసేనారెడ్డిలు ఏపీఎం వెంకటస్వామి, ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, మధుసూదన్‌రావు, రమేష్‌బాబు, డెలీలా, పీఈటీ వెంకటసుబ్బమ్మ, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, సీసీలు రాము, సౌరీ, పద్మ, వసంత, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ చెన్నయ్యకి స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు

**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన డాక్టర్ చెన్నయ్యకి వేదరహిత ఫౌండేషన్ మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయ గానసభ నందు స్వామి వివేకానంద జయింతి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో



కవిసమ్మేళనం మరియు స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు ప్రదానం జరిగింది. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన డాక్టర్ చీదరాల చెన్నయ్యకు స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డును ప్రధానం చేశారు. మెమోంటో శాలువా ,మెడల్ సర్టిఫికేట్ ,మాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో రచయిత్రి సుంకర మౌనిక, ఉప్పలశ్రీనివాసగుప్తా, కె .మురళీమోహన్‌రాజు, డాక్టర్ ఎస్ రామచంద్రరావు, డాక్టర్ రాధాకుసుమ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే కాకర్ల లక్ష్యం

**వరికుంటపాడు,జనవరి 12,ప్రభాతవార్త :** ఉద యగిరి నియోజకవర్గంలో ఉన్న పేదల ప్రజలందరి ఆరోగ్యమే లక్ష్యంగా కాకర్ల ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ 234 వ రోజు సంజీవని ఆరోగ్యరథం ద్వారా మండలంలోని గొల్లపల్లిలో శుక్రవారం ఉ చిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ క్యాంపులో భాగంగా ఆ గ్రామానికి చెందిన 118 మంది వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి,వారికి అవస రమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ విధంగా ఉచిత సేవలను ప్రజలకు చేరువ చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ కు గ్రామస్తులు కృతజ్ఞ తలు తెలిపారు.ట్రస్ట్ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.



## బసవరాజు పాదయాత్రకు స్వాగతం పలికిన మన ఎమ్మార్పీఎస్ నేతలు

**నెల్లూరు టౌన్, జనవరి 12, ప్రభాతవార్త** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 175 స్థానాలకు 175 విజయం సాధించాలని జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాలని కోరుతూ ఎస్సీ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు బసవరాజు నిర్వహిస్తున్న పాదయాత్ర శుక్రవారం నెల్లూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక



అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు, పల్లాల సునీత సంయుక్త ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. నెల్లూరు కరెంట్ ఆఫీస్ సెంటర్లో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాకులూరు శ్రీనివాసులు, తాళ్లూరు పృధ్వి, సిద్దవరపు పెంచలయ్య, కాకులూరి శీనయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరులో మానవహారం

**విడవలూరు,జనవరి12,ప్రభాతవార్త** విడవలూరు మండంలోని ముదివర్తి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా దళిత వర్గాలు శుక్రవారం మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా బడుగు,బలహీన వర్గాలు కలిసికట్టుగా ఉండాలని ఆలోచనతో రాజ్యాంగంనిర్మాంచారు.కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 19వ తేదీన 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదవర్తి సొసైటీ చైర్మన్ కొండూరు లక్ష్మీనారాయణరెడ్డి,వెంకటసుబ్బారెడ్డి,గోపి,సౌందర్య,సందీప్,రఘు,పంచాయతీరాజశాఖ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు , రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ఎన్ఆర్ఈజీఎస్ విజిలెన్స్ అధికారి సురేష్ తెలిపారు. కోవూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ బహిరంగ వేదికను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ఈ పథకం కింద చేపట్టే ప్రతి పనికి పనులు చేపట్టక ముందు , చేపడుతున్నప్పుడు, పూర్తయిన తర్వాత తప్పనిసరిగా మూడు దశల్లో ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో తప్పక నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకం కింద చేపట్టే పనులు ఎక్కడా కూడా నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు లేని పక్షంలో సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్ నుంచి నిధులు రికవరీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ పథకం కింద పనులు చపడుతున్న కూలీలకు సంబంధించి హాజరు నమోదు విషయంలో కూడా పారదర్శకత తప్పనిసరి అన్నారు. మొత్తం మండలంలో చేపట్టిన పనులకు సంబంధించి వివిధ పథకాల్లో 66,059 రూపాయలు నిధులను సంబంధిత డ్వామా సిబ్బంది నుంచి రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికలో క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వేణుగోపాల్, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, డ్వామా ఏపీడీలు శ్రీహరిరెడ్డి, మృదుల, ఎస్ఆర్‌పీ మురాద్, ఏపీవో సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## రాపూరులో అంబేద్కర్ సామాజిక విగ్రహ మానవహారం

**రాపూరు,జనవరి12ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో శుక్రవారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌సామాజిక విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మండల అధికారులు,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, ర్యాలీ మానవాహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యలయం నుండి బాలాజీ కళ్యాణ మండపం సెంటర్ వరకు ర్యాలీ చేసి అక్కడ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపతానికి నాయకులు,అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించి,పెద్ద ఎత్తున వచ్చిన అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, గ్రామ వాలంటీర్లు, పోదుపు మహిళలచేమానవాహారం నిర్వహించారు. రాపూరు గ్రామ సర్పంచ్ భూపతి జయమ్మ, వైస్ యంపీపీపోలంరెడ్డి పెంచల రెడ్డి, మం డల జెసియస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి,యంపీడీఓ అప్పాజీ, స్థానిక సంస్థలప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాపూరు సెక్రటరీ శ్రీనివాసరావు, గ్రామ వాలంటీర్లు, పోదుపు మహిళలు, తదితరులున్నారు.

## దారి విషయంలో తహశిల్దార్ అనుచిత వైఖరిపై ధర్నా



**రాపూరు,జనవరి12ప్రభాతవార్త** మండలంలోని యంవిపురం పంచాయితీలోని చుట్టుపాళెం గ్రామంలో తమ భూములకు వెల్లే దారికిఅడ్డంగా కంప వేసి తమ భూములకు దారి లేకుండా చేస్తున్న విషయమై తాము ఎన్నిసార్లు తహశిల్దార్‌కు,ఆర్ఐకువిన్నవించుకున్న వారు తమనే దుర్భాషలాడుతూ తమకు అన్యాయం చేస్తున్నారని తమకు న్యాయం చేయాలంటూ చుట్టుపాళెం గ్రామానికి చెందిన భాదిత రైతులు శుక్రవారం తహశిల్దార్ కార్యలయం ముందు ధర్నా చేసి నిరసనతెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామ సమీపాన వున్న తెలుగుగంగ కాలువ నుండి పిన్నేరు వాగుకువెల్లే దారిలో తమ గ్రామానికి చెందిన రైతులకు సుమారు 150 ఎకరాలు వుందన్నారు. ఇందులోకి వేల్లే దారినితమ గ్రామాంలో నివాసంలేని కోందరు దారికి అడ్డంగా కంప వేసి తమ భూములలోకి వేల్లేందుకు వీలు లేకుండాచేశారన్నారు. దీని విషయమై ఎన్ని సార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోక పోగా తహశిల్దార్ తమ పట్ల అనుషిత వైఖరి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ దారి విషయమై సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## టీడీపీలో చేరనున్న జమీర్

**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ శ్రామికనగర్‌కు చెందిన వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ జమీర్ తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుగుదేశం పార్టీ



రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం శ్రామికనగర్లో ఉన్న జమీర్ ఇంటికి కోటంరెడ్డి వెళ్లి ఆయనను పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. దానికి జమీర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈనెల 28వ తారీఖున ఆదివారం సాయంత్రం 6గంటలకు టీడీపీలో వారి మిత్రబృందంతోపాటు చేరతారని హామీ ఇవ్వడం జరిగిందని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. టీడీపీలో చేరేందుకు సంక్రాంతి తరువాత చాలామంది నేతలు సిద్దంగా ఉన్నారని ఆయన తెలియచేశారు. కష్టకాలంలో పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తల అధికారంలోకి వచ్చిన వెంటనే ఋణం తీర్చుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

## బుచ్చిలో జన్‌భగీదారి కార్యక్రమం



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర్ పాలక పంచాయితీలో ఎస్‌సిసెల్ అద్యక్షులు బట్టా విల్సన్ ఆద్వర్యంలో జగన్‌భగేదారికార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గోన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహాం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు ప్రపంచ గర్వించ దగ్గ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆమె కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చరిత్ర అని ఆమె కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛా వాయువులన అందించిన ఆ మహానీయుడ్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె కోరారు. కమీషన్ చంద్రశేఖర్‌రెడ్డి,దళితనాయకులు భీమతాటి వెంకటరమణయ్య, కౌన్సిలర్లు చీర్లప్రసాద్‌యాదవ్, షేక్ షకిలాబేగం,కౌన్సిలర్ శ్రీదేవి,నాగరాజు, బట్టా ప్రవల్లిక, చింతం చలపతి,బిట్రగుంట సురేష్, తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ సమ్మెకు యూటీఎఫ్, జనవిజ్ఞాన వేదిక సంఘీభావం

**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ప్రాంగణంలో గత 32 రోజులుగా జరుగుతున్న అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెకు కోవూరు ప్రాంతీయ మండలాల యూటీఎఫ్, జనవిజ్ఞాన వేదిక నేతలు శుక్రవారం తమ సంఘీభావాన్ని ప్రకటించడమే కాకుండా తమవంతుగా 15 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ అంగ న్‌వాడీలు చేస్తున్న సమ్మె న్యాయసమ్మతమైందే అన్నారు. సమానపనికి సమాన వేతనం చెల్లించాలని , లేనిపక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజా వలి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చే ముందు ఉద్యోగులతో ఫ్రెండ్లీ గా ఉంటానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఉద్యోగ ఉపాధ్యా య, కార్మిక వర్గం మీద ప్రభుత్వం అనుసరించే విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం మంచిది కాదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు తిరుపాల్, జనవిజ్ఞాన వేదిక నేతలు భాస్కర్‌రావు, భారతి, మాలకొం డయ్య, వెంకటేశ్వర్లు, ఇలియాజ్, సీఐటీయూ నేతలు శేషయ్య, సుబ్బరావు, అఫ్రోజ్ ఖాన్‌లు ఉన్నారు.

## విశ్వభారతి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**దుత్తలూరు,జనవరి12,ప్రభాతవార్త** విశ్వభారతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నర్రావుల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో దుత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా స్వామి వివేకానందకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెడ్‌క్రాస్ బ్లెడ్ సెంటర్ మోటివేటర్ భాస్కర్‌రావు,టెక్నికల్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు,సంస్థ సభ్యులు రామయ్య,సురేష్ ,కృష్ణ,రాజా,శ్రీకాంత్,నాయబ్‌రసూల్,రెడ్‌క్రాస్ సిబ్బంది లక్ష్మీప్రసన్న,శ్రీలక్ష్మీ,పెంచలయ్య పాల్గొన్నారు.

# అందరి ఆత్మీయుడు మన విక్రముడు



**ఆత్మకూరు ,జనవరి12,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి అతి తక్కువ కాలంలోనే అందరి ఆత్మీయుడిగా మారారు ఆత్మకూరు నియో జకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి.ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో తనకు కేటాయించిన శాఖల ద్వారా కృషి చేస్తూ వచ్చి హఠాన్మరణం చెందిన అన్న దివంగత మంత్రి మేకపాటి గౌతం రెడ్డి ఆశయసాధనే తన లక్ష్యమని నియోజకవర్గ ప్రజలందరి రుణం తీర్చుకునే విధంగా అభివృద్ధిచేసి చూపిస్తానని మీసహకారం,,ప్రోత్సాహం ఎప్పుడూ కావాలంటూ ఎన్నికల సమయంలో చెప్పి శాసనసభ్యునిగా నియోజకవర్గ చరిత్రలో అత్యధిక ఓట్ల మెజార్టీతో మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయం సాధించి లక్ష్యసాధనకు అడుగులు ముందుకు వేశారు. ఉన్నత విద్యావంతుడు తమ వ్యాపారాలు చూసుకుంటాడులే అని భావించిన ఆత్మకూరు రాజకీయ ఉద్దండులు సైతం ఔరా అభివృద్ధి,సంక్షేమం ఇలా కూడా చేయవచ్చా అని అందరి ప్రశంసలు పొందారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మో హన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఏ శాసనసభ్యుడు సద్వినియోగం చేసుకోలేని విధంగా చేసుకొని తన ప్రజా ప్రతినిధి పాత్రకు పూర్తి న్యాయం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం అనేక సంస్కరణలు చేపట్టిన విక్రమ్‌రెడ్డి తన సొంత నిధులతో అనేక కుటుంబాలను ఆదుకున్నాడు. అనేక మండలాల్లో పర్యటించిన సమయంలో రైతులు, ప్రజలు తన దృష్టికి తెచ్చిన అనేక సమస్యలకు తన సొంత నిధులు అందజేసి పరిష్కార మార్గాలు చూపారు .ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు ముఖ్యమంత్రి ద్వారా 58దేవాలయాలకు నిధులు మంజూరు దగ్గర నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమశిలలోని సోమేశ్వరాలయ నిర్మాణం కోసం 50 లక్షలు తన సొంత నిధులను అందజేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు తోడు ప్రవేటు భాగస్వామ్యంతోడైతే మరింత అభివృద్ధి చేసుకోవచ్చుని ఏర్పాటు చేసిన ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం , వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని నియోజకవర్గానికి ఆహ్వానించి ఆధునిక సాంకేతికతో ఆధునీకరణకు చేస్తున్న కార్యాచరణ వివిధరకాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా తన కార్యాలయంలో విభాగాన్ని ఏర్పాటు చేసి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఇలా ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డి నియోజకవర్గం సర్వతోము ఖాభివృద్ధికి కృషి చేస్తూనే సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. అటు ప్రజా ప్రతినిధిగా ప్రజల సమస్యలను వారు కోరిన అభివృద్ధి పనులను నిర్వహిస్తూనే మరో వైపు పార్టీ నాయకులందరిని సమన్వయం చేసుకునేలా ఆయన అల్పాహార, భోజన విందు సమావేశాలు తలపండిన రాజకీయ నాయకులను సైతం ఆలోచనలకు గురిచేశారు. గ్రామాల్లో సమస్యలను అవసరమైన అభివృద్ధిని , పార్టీ స్థితిగతులను ఇలా ప్రతివిషయాన్ని ఆ నాయకుల ద్వారా చర్చించి నిర్ణయం తీసుకుంటుడ డంతో వారి మనస్సుల్లోను మంచి స్థానాన్ని సొంత చేసుకున్నారు. ఇలా అందరి కోసం ఒకటిగా మారి కృషి చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవం శనివారం భారీ స్థాయిలో నిర్వహించేందుకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజలు ఏర్పాట్లు చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ శాసనసభ్యునిగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించుకుంటామనియువతరంప్రతినిధిగా భవిష్యత్తుకు సారధిగా మావిక్రముడు అందరికిఆదర్శంగా నిలుస్తారం టున్నారు.

## జనసేన నాయకులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి ఆత్మీయ సమావేశం



**నెల్లూరు,జనవరి12 ప్రభాతవార్త–విద్య** శుక్రవారం నగరంలోని స్దానిక జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యాలయంలో ఆపార్టీ నాయకులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి,ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కోటంరెడ్డి సోదరులకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు తెలుగు దేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్ధుల గెలుపుకు అందరూ శక్తివంచన లేకుండా కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్ధానాల్లో 10 స్దానాలను కైవశంచేసుకునేందుకు కార్యకర్తలు, నాయకులు కష్టపడాలన్నారు. కోటం రెడ్డి సోదరులు మాట్లాడుతు నెల్లూరు రూరల్‌లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎప్పటి కప్పుడు ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాను , తన కట్టుంబ సభ్యులు కూడా ప్రజల్లో మమేకం అవుతూ అనేక కార్యక్రమాలు చేస్తున్నామని పేరొ ్కన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకమని ప్ర జలు అధికార వైకాపాకు బుద్ధి చెప్పాల నికోరారు.జనసేన నాయకులు కోటం రెడ్డి సోదరులను ఘనంగా సత్క రించారు.నాయకులుషేక్.ఆలియా, కరీం, ఉదయ్,పవన్‌యాదవ్,పెంచల నాయుడు,రాజా నాయుడు, జగదీష్‌రెడ్డి, ఇందూరు శ్రీనివాసులురెడ్డి, జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





















## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన



**సైదాపురం, జనవరి 12, ప్రభాతవార్త** మండల పరిధిలోని తోచం, కొమ్మిపాడు గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా నోడల్ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో మండల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు శుక్రవారం కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వికసిత భారత్ సంకల్ప యాత్ర సైదాపురం మండలంలో దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం మండలాన్ని ప్రధమ స్థానంలో గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నోడల్ అధికారి శివకుమార్, ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వ పథకాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించిన మండల వ్యవసాయాధికారిణి పచ్చ హైమావతికి, అలాగే పొదుపు మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన ఏపీఎం రాధమ్మకు, పంచాయతీ కార్యదర్శి శశిఇంద్రాణికి, హౌసింగ్ ఏఈ భాస్కరరావు తదితరులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైదాపురం పీకేఎస్ హెచ్‌పీ గ్యాస్ అధినేత పార్ధసారది, వైద్యులు జనార్ధన్, హార్టికల్చర్ మండల అధికారి ఆనంద్, ఏపీఓ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ కళాశాల పూర్వవిద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం



**నెల్లూరు,జనవరి12 ప్రభాత వార్త–విద్య** నగరంలోని స్ధానిక విఆర్ కళాశాలలో 1995–98 బ్యాచ్ కి చెందిన బిఎస్సీ పూర్వ విద్యార్ధుల ఆత్మీయసమ్మేళనాన్ని గురువారం స్ధానిక కళాశాలలో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్ధుల ఆనందోత్సాహల నడుగ సందడిగా సాగిన ఆ కార్యక్రమంలో అప్పటి అధ్యాపకులు హాజరై య్యారు. పూర్వ విదా ్యర్ధులకు వారికి విద్యాబుద్దులు నేర్పిన అధ్యాపకులను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పూర్వ విద్యార్ధుల ఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించుకోవటం సంతోషంగా ఉందన్నారు. పాత మిత్రులను , అధ్యాపకులను చూస్తుంటే నాటి మధుర సృతులు గుర్తుకు వచ్చాయని వారి సంతోషాన్ని వ్యక్తంచేశారు. అలాగే పూర్వ విద్యార్ధులు అందరూ కళాశాల ప్రతిష్ట పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ తదితర విభాగాలకు చెందిన అధ్యాపకులు చంద్రబాబు, ప్రభావతి, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్,సుబ్రహణ్యం, భాస్కరరావు, అమృతవల్లి, పద్మప్రియ, ప్రభావతి, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

## బోర్డులు ఉంటేనే పొగాకు ఉత్పత్తులు అమ్మాలి



**నెల్లూరు జనవరి 12, ప్రభాతవార్త–వైద్యం** హెచ్చరిక బోర్డులను పెట్టి మాత్రమే పొగాకు ఉత్పత్తులను అమ్మాలని ఎన్ఎస్‌పిఒ డాక్టర్ ఎన్‌వి సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఆదేశాల మేరకు ఎన్‌సిడి సెక్షన్ ప్రోగ్రామ్ అధికారి ఆధ్వర్యంలో జాతీయ పొగాకు నియంత్రణ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ని సుధీర్‌కుమార్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర లీగల్ కన్సల్టెంట్ పి శివకుమార్, పోలీసు అధికారి, ఫుడ్‌సేఫ్టీ అధికారిలతో కలిసి నగరంలోని కపాడిపాళెం పరిధిలోని నర్తకి సెంటర్‌లో పొగాకు ఉత్పత్తులపై దాడులు చేశారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేదించే బోర్టులను ఉంచి పొగాకు ఉత్పత్తులను అమ్మాలని వారు దుకాణ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. అలా కాకుండా అమ్మకాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్‌సి ఎంఒ డాక్టర్ కళ్యాణ్, డిసిఎం సునీత, సూపర్‌వైజర్, సైకాలజిస్ట్ సరస్వతి, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం, ఆశాలు, సంతపేట పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డిపాళెం కనకదుర్గమ్మను దర్శించుకున్న సుగుణమ్మ



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త** కావలి పట్టణం వడ్డిపాళెంలో వేంచేసి వున్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆమె అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. కావలి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకుని తాము పనిచేస్తున్నామని సుగుణమ్మ తెలిపారు. పసుపులేటి కుటుంబం కావలి నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవలు కమిటీ సభ్యులు కొనియాడారు. తామంతా మీ వెంటే పయనిస్తామని వారు సుగుణమ్మకు హామీ ఇచ్చారు.

## ఎర్ర చీరలు, నల్ల రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకొని అంగన్వాడీలు నిరసనలు



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎర్ర చీరలు ధరించి నల్ల రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకొని నిరసనలు వ్యక్తం చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 32వ రోజుకు చేరింది. ఈ సమ్మె శిబిరంలో యుటిఎఫ్ నాయకులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు పాల్గొని మద్దతు ఇచ్చారు. అనంతరం యుటిఎఫ్ నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చకుండా చర్చల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. కనీస వేతనం 26 వేలు చెల్లించాలన్నారు. గ్రాట్యూటీ పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె కొనసాగుతుందని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేత టి.మాల్యాద్రి, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, యుటిఎఫ్ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, మాధవరావు, జనవిజ్ఞాన వేదిక నేత పి.జానకిరాం, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## చెంచయ్య పార్ధీవదేహానికి నివాళులు అర్పించిన మేయర్ దంపతులు




**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 12,ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్‌లో వివిధ విభాగాల పనిచేసి,ప్రస్తుతం ఇంజనీరింగ్ విభాగంలో సుపరింటెండ్‌గా విధులు నిర్వహిస్తున్న యాకసిరి చెంచయ్య శుక్రవారం హార్ట్‌ఎటాక్‌తో అకాలమరణానికి గురైన ఆయన పార్ధీవదేహానికి నివాళులు అర్పించిన మేయర్ దంపతులు స్రవంతి,జయవర్ధన్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు.

## విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి



**కోవూరు, జనవరి 12ప్రభాతవార్త** : విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా 24/7 అందించేలా ట్రాన్స్‌కో అధికార సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ అండ్ హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ ఎన్‌వీఎస్ సుబ్బరాజు అన్నారు. స్థానిక కోవూరులోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఫిబ్రవరి ,. మార్చి నెలల్లో గాలులు ఎక్కువగా వీచే అవకాశం ఉన్నందున 33/11 కేవీ లైన్స్‌ను నిరంతరంగా పెట్రోలింగ్ చేసేలా చర్యలు తీసుకుని ఏమైనా లోపాలు ఉంటే వెంటనే దానికి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయాలను పూర్తిగా తగ్గించేలా ట్రాన్స్‌కో శాఖ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట జిల్లా ట్రాన్స్‌కో శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు విజయన్, కోవూరు ట్రాన్స్‌కో విద్యుత్ సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. విజయకుమార్‌రెడ్డి, డీఈలు సతీష్, సునీల్, సీనయ్య, వెంకటేశ్వర్లు, కోవూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోని బుచ్చి, ఇందుకూరుపేట, కోవూరు, రాజుపాలెంకు సంబంధించిన ట్రాన్స్‌కో ఏఈలు ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



చేజర్ల జనవరి 12 ప్రభాతవార్త క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదూరుపల్లిలో శుక్రవారం జరిగిన ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలను ఆఖస్మికంగా ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు విద్యార్దులందరు క్రీడా పోటీలలో పాల్గొని మానసికంగా ఉల్లాసంగా ఉండాలని తెలిపారు. ఆడుదాం ఆంధ్రక్రికెట్ పోటీలలో విజయ వంతం చేయాలని తెలియజేశారు.కాగా ఆదూరుపల్లిలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న క్రికెట్ పోటీలలో యనమదల సచివాలయం జట్టు,ఆదూరుపల్లి సచివాలయం జట్టు ఫైనల్‌కి చేరాయి.ఫైనల్‌లో ఆదూరుపల్లి సచివాలయం జట్లు 59 పరుగులు తేడాతో విజయం సాదించింది.మ్యానాఫ్‌ది మ్యాచ్‌గా ఇరగనబోయిన నరేష్ నిలిచారు.విజేతగా నిలిచిన జట్టు సభ్యులందరికి ఎంపిపి తూమాటి విజయబాస్కర్‌రెడ్డి చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు పి .కృష్ణా,మండలాదికారులు ప్రజాప్రతినిదులు నాయకులు పాల్గోన్నారు.

## అభివృద్ధి చూసి గెలిపించండి

నెల్లూరు జనవరి 12, ప్రభాత వార్త–వైద్యం గతంలో టీడీపీ హయాంలో మాజీమంత్రి పొం గూరు నారాయణ చేసిన అభి వృద్ధిని దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో నారాయ ణని గెలిపించాలని తెలుగు దేశం పార్టీ మాజీమంత్రి నారా యణ సతీమణి రమాదేవి కో రారు. శుక్రవారం నగరంలోని 16వ డివిజన్లో బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పొంగూరు రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానికులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎవరింటికి వెళ్ళినా ఈసారి తప్పకుండా నారాయణకి ఓటువేసి గెలిపిస్తామని చెప్పడం తనకు ఎంతో సంతోషంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానికులే మాకు నారాయణ గెలిపిస్తామని భరోసా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీమున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.